**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.24.08.2018.**

## బైకు దొంగతనానికి పాల్పడిన కేసులో నిందితునికి జైలు శిక్ష

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.451/2017 సెక్షన్ 379 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, ఫ్రైజర్ పేటకు చెందిన కొండా యహోవా(20)కు ఈ రోజు అనగా ది.24.08.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు 8 నెలల 20 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, సింగ్‌నగర్‌కు చెందిన ఉప్పలపాటి భార్గవ సాయి తనకు ఉన్నటువంటి ఫల్సర్ మోటారు సైకిల్ ఎపి07సిఎస్6645 నెంబరు గల బైకును ది.24.10.2017వ తేదిన సాయంత్రం 5.00 గంటలకు తన ఇంటివద్ద గల షెడ్డులో పార్క్ చేసి, తిరిగి మరుసటి రోజు ఉదయం 4.30 గంటలకు చూచుకోనగా తన బైకును పై నిందితుడు దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో భాదితుడు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ కేసులు నమోదు చేసి, సిసిఎస్ పోలీసు వారికి పంపగా సిసిఎస్ ఎస్.ఐ శ్రీ వి.కృష్ణబాబు గారు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, ఫ్రైజర్ పేటకు చెందిన కొండా యహోవా(20)పై కేసు నిరూపించ బడటంతో, ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.భూపాల్ రెడ్డి గారు, ఈ రోజు అనగా ది.24.08.2018న నిందితునకు 8 నెలల 20 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది.

---xx---